# కరెంట్ అఫైర్స్

## అంతర్జాతీయం

1. భారత్‌లో అనేక ఉగ్రదాడులకు పాల్పడ్డ పాకిస్థాన్ ప్రేరేపిత జైష్ ఎ మహ్మద్ అధిపతి మసూద్ అజార్‌ను 'అంతర్జాతీయ ఉగ్రవాది'గా ఐక్యరాజ్య సమితి ఏ రోజున ప్రకటించింది. (1999లో ఎయిర్ ఇండియా విమానాన్ని హైజాక్ చేసిన ఉగ్రవాదులు 1994 నుంచి భారత జైలులో ఉన్న అజార్‌ను విడిపించుకుపోయారు. ఆ తర్వాత జైష్ ఎ మహ్మద్‌ను స్థాపించిన అజార్ 2000లో కశ్మీర్‌లోని బాదామిబాగ్ సైనిక స్థావరంపై దాడి చేయించాడు. ఈ ఘటనలో 17 మంది జవాన్లు నేలకొరిగారు. 2001లో భారత పార్లమెంటుపై దాడికి పథకం వేశాడు. ఆ తర్వాత పఠాన్‌కోట్, ఉరి, పుల్వామా తదితర ఘటనలకీ ఇతడే సూత్రధారి. ఇతడికి పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐ అన్ని విధాలుగా తెరవెనుక సాయం అందిస్తోంది.)

   1) 2019 మే 1　2) 2019 మే 3　3) 2019 మే 5　4) 2019 మే 7

2. ఆఫ్రికాలో తిరుగాడినట్లుగా భావిస్తున్న పెద్ద సింహం అవశేషాలను శాస్త్రవేత్తలు ఇటీవల ఏ దేశంలో కనుగొన్నారు? (1500 కిలోల బరువుతో ధ్రువ ఎలుగు పరిమాణంలో ఉన్న ఈ పెద్ద సింహం 'సింబక్యూబ్వా కూటోకాఫ్రికా' జాతికి చెందినట్లుగా పురాజంతు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.)

   1) మడగాస్కర్　2) ఈజిప్ట్　3) కెన్యా　4) మొజాంబిక్

3. చంద్రుడిపైకి మనుషులను, ఇతర వాహనాలు, పరికరాలను పంపే అంతరిక్ష వాహకనౌక 'బ్లూ మూన్ ల్యాండర్'ను ఇటీవల ఎవరు ఆవిష్కరించారు? (ఈయనకు చెందిన బ్లూ ఆరిజిన్ అంతరిక్ష కంపెనీ ఈ లూనార్ ల్యాండర్‌ను రూపకల్పన చేసింది.)

   1) ఫేస్‌బుక్ సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్　2) మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్

   3) అమెరికా ప్రముఖ వ్యాపారవేత్త వారెన్ బఫెట్　4) అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్

4. 'వీధి బాలల క్రికెట్ ప్రపంచకప్-2019 (ఎస్‌సీసీడబ్ల్యూసీ-స్ట్రీట్ ఛైల్డ్ క్రికెట్ వరల్డ్‌కప్)ని ఏ జట్టు గెలుచుకుంది? (2019 ఏప్రిల్ 30 నుంచి మే 7 వరకు ఇంగ్లండ్‌లో ఈ క్రికెట్ పోటీలు జరిగాయి. స్ట్రీట్ 20 క్రికెట్‌గా కూడా ఈ పోటీలను వ్యవహరించారు.)

   1) భారత్　2) బంగ్లాదేశ్　3) ఇంగ్లండ్　4) వెస్టిండీస్

**సమాధానాలు:** 1-1 2-3 3-4 4-1

## జాతీయం

1. దేశవ్యాప్తంగా ఈ ఏడాది ఫిబ్రవరి వరకూ ఉత్పత్తి అయిన మొత్తం ఘన వ్యర్థాల్లో ఎంత శాతాన్ని శుద్ధిచేయగలిగినట్లు కేంద్ర, గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఇటీవల వెల్లడించింది? (84 శాతం ఘన వ్యర్థాల శుద్ధితో ఛత్తీస్‌గఢ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో గుజరాత్, మధ్యప్రదేశ్, తెలంగాణ ఉన్నాయి)

   1) 53%　2) 63%　3) 73%　4) 83%

2. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ రంజన్ గొగోయ్‌పై మాజీ ఉద్యోగిని చేసిన లైంగిక ఆరోపణల్లో నిజానిజాలు తేల్చడానికి ఏర్పడిన సుప్రీంకోర్టు అంతర్గత విచారణ కమిటీకి ఎవరు నేతృత్వం వహించారు? (ఈ త్రిసభ్య కమిటీలో జస్టిస్ ఇందు మల్హోత్రా, జస్టిస్ ఇందిరా బెనర్జీలు ఇతర సభ్యులు. ఈ కమిటీ సీజేఐకి క్లీన్‌చిట్ ఇచ్చింది)

   1) జస్టిస్ ఎన్.వి.రమణ　2) జస్టిస్ ఎస్.ఎ.బోబ్డే

   3) జస్టిస్ అరుణ్ మిశ్రా　4) జస్టిస్ ఆర్.ఎఫ్.నారిమన్

3. కింది అంశాల్లో సరైనవి ఏవి?

   ఎ) స్కార్పిన్ శ్రేణికి చెందిన ఐఎన్ఎస్ వెలా జలాంతర్గామిని 2019 మే 6న ముంబయిలోని మజ్‌గావ్‌డాక్ షిప్‌యార్డ్‌లో జలప్రవేశం చేయించారు. పలు పరీక్షలు నిర్వహించిన అనంతరం దీన్ని భారత నౌకా దళానికి అప్పగించనున్నారు.

బి) స్కార్పిన్ శ్రేణిలో ఇది నాలుగో జలాంతర్గామి. ఈ శ్రేణిలో మొత్తం ఆరు జలాంతర్గాములను భారత్‌లో నిర్మించేందుకు ప్రభుత్వ రంగ మజగావ్ డాక్‌షిప్ బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్) సంస్థ ఫ్రాన్స్‌కు చెందిన ఎమ్ఎస్ నావల్ గ్రూప్‌తో ఒప్పందం కుదుర్చుకుంది.

సి) ఇప్పటికే ఐఎన్ఎస్ కల్వరి, ఐఎన్ఎస్ ఖండేరి, ఐఎన్ఎస్ కరంజ్ జలాంతర్గాములను ప్రారంభించారు. కల్వరి నౌకాదళంలో చేరగా, మిగిలిన రెండూ పరీక్షల దశలో ఉన్నాయి.

డి) ఐఎన్ఎస్ వెలా 1973 నుంచి 2010 వరకు భారత నావికాదళంలో సేవలందించింది. తాజాగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన వెలా కొత్త జలాంతర్గామి అందుబాటులోకి వచ్చింది.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) అన్నీ

**4.** ధైర్యసాహసాలు ప్రదర్శించి, అంకిత భావంతో విధులను నిర్వహించేవారికి మెక్‌కెయిన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ లీడర్ షిప్ ఏటా అందించే 'కరేజ్ అండ్ లీడర్‌షిప్ అవార్డు'ను 2019కి గాను గెల్చుకున్న దిల్లీ పోలీస్ అధికారిణి ఎవరు?

1) ఛాయాశర్మ 2) కృష్ణ మోహిత 3) అనితా రామ్ 4) కవితా కౌర్

**సమాధానాలు:** 1-1 2-2 3-4 4-1

# రాష్ట్రీయం

**1.** తెలంగాణ అధికార భాషా సంఘం ఛైర్మన్ దేవులపల్లి ప్రభాకర్‌రావు పదవీ కాలాన్ని తిరిగి ఎంత కాలంపాటు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2019 మే 2న ఉత్తర్వులు జారీ చేసింది?

1) ఏడాది 2) రెండేళ్లు 3) మూడేళ్లు 4) నాలుగేళ్లు

**2.** తెలంగాణలో కాలుష్యం బారిన పడిన ఎనిమిది నదుల్లో దేని ప్రక్షాళనకు కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ)కు తెలిపింది?

1) మూసీ 2) మంజీరా 3) నక్కవాగు 4) మూడు

**3.** కృష్ణానది ప్రక్షాళనకు 'నేను సైతం కృష్ణమ్మ శుద్ధి సేవలో' పేరిట వినూత్న కార్యక్రమాన్ని ఏపీలోని కృష్ణా జిల్లా యంత్రాంగం ఏ రోజున ప్రారంభించింది? (ఇక నుంచి ప్రతినెల 2, 3 శనివారాల్లో ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని అధికారులు నిర్ణయించారు)

1) 2019 మే 2 2) 2019 మే 4 3) 2019 మే 6 4) 2019 మే 8

**4.** తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొంది 17వ లోక్‌సభకు ఎన్నికైన సభ్యుల్లోనే పిన్న వయస్కురాలిగా గుర్తింపు పొందిన వైకాపా అభ్యర్థి గొడ్డేటి మాధవి ఏ నియోజకవర్గం నుంచి గెలుపొందారు? (మాధవి 1992 జూన్ 18న జన్మించారు. ప్రస్తుతం ఈమె వయసు 26 సంవత్సరాల 11 నెలలు. 17వ లోక్‌సభకు ఎన్నికైనవారిలో అతిపెద్ద వయస్కులుగా శ్రీనగర్ నుంచి ఎన్నికైన ఫరూక్ అబ్దుల్లా వార్తల్లో నిలిచారు. ఈయన వయసు 81 సంవత్సరాలు)

1) అమలాపురం 2) అరకు 3) విజయనగరం 4) చిత్తూరు

**5.** ఇండియన్ ఫార్మర్స్ ఫర్టిలైజర్స్ కో ఆపరేటివ్ లిమిటెడ్ (ఇఫ్కో) డైరెక్టర్‌గా ఇటీవల ఎవరు ఎన్నికయ్యారు? (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, గోవాలతో కూడిన నియోజకవర్గానికి సంబంధించి దిల్లీలో జరిగిన ఎన్నికల్లో మహారాష్ట్రకు చెందిన వివేక్ బిపిన్ దాదా కోలేపై తెలంగాణకు చెందిన ఈయన విజయం సాధించారు. ఈ పదవిలో ఈయన అయిదేళ్లపాటు ఉంటారు)

1) హనుమంత్ రెడ్డి 2) మల్లిఖార్జున్ రెడ్డి 3) దేవేందర్ రెడ్డి 4) చంద్రారెడ్డి

**6.** ఉస్మానియా యూనివర్సిటీ, ఇక్రిశాట్ పరిశోధకులు సంయుక్తంగా ఇటీవల ఏ పంట జన్యు చిత్రపటాన్ని ఆవిష్కరించి విశ్లేషించారు? ('నేచర్ జెనెటిక్స్' అనే ప్రముఖ జర్నల్స్‌లో దీనికి సంబంధించి పరిశోధన పత్రాలు ప్రచురితమయ్యాయి.)

1) శనగలు 2) వేరు శనగలు 3) ఆముదాలు 4) 1, 2

**సమాధానాలు:** 1-1 2-4 3-1 4-2 5-3 6-4

## ఇతరాలు

**1.** 'ది బేర్ ఫుట్ కోచ్' పుస్తకాన్ని ఇటీవల ఎవరు రచించారు? (దక్షిణాఫ్రికాకు చెందిన ఇతను గతంలో భారత క్రికెట్ జట్టుకు మానసిక శిక్షకుడిగా వ్యవహరించారు)

1) గ్యారీకిర్‌స్టెన్ 2) జాన్ రైట్ 3) డంకన్ ఫ్లెచర్ 4) ప్యాడీ అప్టన్

**2.** ప్రతిష్ఠాత్మక 'ఏషియన్ కాలేజ్ ఆఫ్ జర్నలిజం - 2018' అవార్డు (ఏసీజే అవార్డు)ను గెలుచుకున్న ప్రముఖ జర్నలిస్టు ఎవరు? (గతేడాది ఈమె రాసిన 'కోల్‌గేట్ 2.0' వ్యాసం పరిశోధనాత్మక జర్నలిజం విభాగంలో ఈ పురస్కారానికి ఎంపికైంది. ఛత్తీస్‌గఢ్‌లోని పర్సా, కాంతబాసన్ ప్రాంతాల్లో బొగ్గు గనులను కేటాయించడం వల్ల అడవి ఏ విధంగా తగ్గిపోతున్నది.. గిరిజనులకు అటవీ భూములపై హక్కులు ఎందుకు నిరాకరిస్తున్నారు.. ప్రజలు తమ జీవనోపాధిని ఏ విధంగా కోల్పోతున్నారు. తదితర విషయాలపై ఈమె పరిశోధన చేసి రాసిన వ్యాసం కారవాన్ మ్యాగజీన్‌లో గతేడాది మార్చిలో ప్రచురితమైంది.)

1) షిరీన్ భాన్ 2) నిలీనా ఎంఎస్ 3) నీరజ్ బధ్వర్ 4) అనూభా భోస్లే

**3.** 'మిస్ సూపర్ గ్లోబ్ ఇండియా-2019' అందాల పోటీల్లో విజేతగా నిలిచిన యువతి ఎవరు? (ఈమెది చెన్నైలో స్థిరపడిన తెలుగు కుటుంబం. కేరళలోని కోజికోడ్‌లో ఈ పోటీలు జరిగాయి. వచ్చే అక్టోబరులో దుబాయ్‌లో జరగనున్న 'మిస్ సూపర్ గ్లోబ్ ఇంటర్నేషనల్ పోటీలకు భారత్ తరపున ఈమె ప్రాతినిధ్యం వహిస్తారు).

1) అక్షర రెడ్డి 2) గీతా మాలిక్ 3) అన్వూ పటేల్ 4) హరితా చౌదరి

**4.** బ్రెజిల్ ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2019 పురుషుల డబుల్స్ టైటిల్ విజేతలుగా ఎవరు నిలిచారు?

1) కిదాంబి శ్రీకాంత్, సాత్విక్ సాయిరాజ్ 2) భమిడిపాటి సాయి ప్రణీత్, చిరాగ్‌షెట్టి

3) సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ షెట్టి 4) కిదాంబి శ్రీకాంత్, చిరాగ్ షెట్టి

**5.** అత్యంత అరుదైన విషసర్పం 'పిట్ వైపర్'ను 70 ఏళ్ల తర్వాత తాజాగా ఏ రాష్ట్రంలోని పశ్చిమ కమెంగ్ జిల్లా, ఈగల్ నెస్ట్‌లోని అడవుల్లో కనుగొన్నారు?

1) మేఘాలయ 2) అరుణాచల్‌ప్రదేశ్ 3) మిజోరం 4) సిక్కిం

**సమాధానాలు:** 1-4 2-2 3-1 4-3 5-2.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**

www.eenadupratibha.net